

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 25 మే 2025 పేజీలు : 04


# ఎమ్మెల్యే వర్సెస్ మేయర్

## - అవినీతిపై మాటల యుద్ధం





**అనంతపురం సిటీ, మే 24 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర మేయర్ మహ్మద్ వసీంల మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో పలు మార్లు ఎమ్మెల్యే, మేయర్ మధ్య పలు సందర్భాల్లో మాటల యుద్ధం చోటు చేసుకున్నప్పటికీ తాజాగా శుక్రవారం ఎమ్మెల్యే మేయర్ మధ్య జరిగిన సవాల్ ప్రతి సవాల్ చర్చనీయాంశంగా మారింది. నగర పాలక సంస్థకు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా మంజూరైన వాహనాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కార్యక్రమం అనంతరం అనంతపురం నగరంలో ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని, డంపింగ్‌యార్డు వయోమయనింగ్‌లో మాజీ ఎమ్మెల్యే, మేయర్‌లు కలిసి 9 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాకుండా కడప నగరపాలక సంస్థ తరహాలోనే మేయర్ అవినీతి రట్టు చేసి ఆయనను పదవి నుంచి దించుతామని పేర్కొన్నారు. మేయర్ డమ్మీ అని ఎమ్మెల్యే విమర్శించారు. తన హయాంలోనే నగరాభివృద్ధి జరుగుతోందని వ్యాఖ్యానించారు. అనంతరం అవే వాహనాలను పరిశీలించేందుకు వెళ్లిన మేయర్ మహ్మద్ వసీం ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఘాటుగా స్పందిస్తూ.. విలేకర్లతో మాట్లాడుతూ.. తన హయాంలో అభివృద్ధి జరిగింది తప్పా అవినీతికి ఆస్కారం లేదన్నారు. తనపై మాజీ ఎమ్మెల్యేపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. డంపింగ్‌యార్డు వ్యవహారంలో ఇప్పటి వరకు రూ.11కోట్లు లోపే బిల్లులు జరిగాయని, తమ హయాంలో రూ.5.36 కోట్లు మాత్రమే బిల్లులు జరిగాయని, 9 కోట్ల అవినీతికి ఆస్కారం ఎక్కడుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అవినీతి చిట్టా తమ వద్ద ఉందని, సరైన సమయంలో బయట పెడతామని ధృటుగా బదులిచ్చారు. అంతేకాకుండా ప్రతిసారి తనను డమ్మి మేయర్ అంటున్నారని, తన హయాంలో రూ.1045 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని ఒక్క రూపాయి కూడా నీ హయాంలో తీసుకురాలేక పోయారని, నీవు డమ్మీనా, నేను డమ్మీనా అంటూ ఎమ్మెల్యే దగ్గుపాటిపై మేయర్ ధ్వజమెత్తినతీరు చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడూ లేని రీతిలో ఎమ్మెల్యే దగ్గుపాటిపై మేయర్ వసీం ఘాటుగా స్పందించిన తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతోంది. ఎమ్మెల్యే మేయర్ మధ్య జరిగిన మాటల యుద్ధం నగరంలో హాట్ టాపిక్‌గా మారింది.

# పేదవారిని ఆదుకోవడమే తెలుగుదేశం లక్ష్యం -మంత్రి సవిత



మంత్రి సవిత ఆధ్వర్యంలో మహానాడుకు తరలి వెళ్తున్న తెలుగుదేశం నాయకులు



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత



ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ మే 24 ప్రభాతవార్త**

సమాజంలోని ప్రతి పేదవాన్ని ఆదుకోవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు శనివారం పట్టణంలో మంత్రి కార్యాలయంలో పలు సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని ఆమె మాట్లాడారు స్వర్గీయ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలేదేవుళ్ళు నినాదంతో స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద గోరంట్ల పెనుకొండ సోమందేపల్లి మండలాలకు చెందిన 13 మంది బాధ్యతలకు 13 లక్షల 8 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. తదనంతరం తన తండ్రి స్వర్గీయ రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థం స్థాపించిన ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి పేదలకు 40 మందికి తోపుడు బండ్లు పంపిణీ చేశారు . తదనంతరం మంత్రి కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ర్యాలీగా తరలివచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల లేచి నివాళులర్పించి పుట్టపర్తి లో జరిగే జిల్లా మహానాడుకు తరలి వెళ్లారు ర్యాలీలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచారు. యువకులు చంద్రబాబు జిందాబాద్ తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు పెద్ద ఎత్తున పార్టీ జెండాలు ప్రదర్శించారు మంత్రి వెంట 50 వాహనాలలో మహానాడుకు తరలి వెళ్లారు కార్యక్రమాలలో పార్టీ మండల కన్వీనర్ ప్రసాద్ పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్ తెలుగుదేశం నాయకులు తివేంద్ర సోమశేఖర్ నంజుండ శ్రీనివాసులు నారాయణస్వామి కేశవయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలే సర్వస్వం

- అధైర్యపడకండి అండగా ఉంటాం...
- సమస్యల పరిష్కారంలో భాగస్వాములవుతాం
- జిల్లా అభివృద్ధికై ముఖ్యమంత్రితో చర్చిస్తాం
- మహానాడులో నేతల భరోసా



వేదికపై సమైక్యత చాటుతున్న జిల్లా నేతలు

**శ్రీసత్యసాయి జిల్లా, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే సర్వస్వం... కష్టపడ్డ కార్యకర్తలకు తగిన ఫలితం ఉంటుంది, ఎవరూ అధైర్యపడవద్దు తాము అండగా ఉంటాం... సమస్యల పరిష్కారంలో తామంతా భాగస్వాములవుతామని తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు తమ పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. శనివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలో కప్పలబండ పారిశ్రామిక వాడ వద్ద శనివారం నిర్వహించిన జిల్లా మహానాడుకు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నేతలందరూ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు అంజినప్ప అధ్యక్షతన జిల్లా మహానాడు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి వర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ధర్మవరం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, డిసిసిబి ఛైర్మన్ నెట్టం వెంకటేష్, తదితర నాయకులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత ఆపరేష్ సింధూర్‌లో ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లు, మరియు పార్టీ కోసం ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల ఆత్మలకు శాంతి కలగాలని రెండి నిమిషాల పాటుమౌనం పాటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు సాధారణ వ్యక్తులకు సైతం రాజకీయ భిక్షపెట్టి అన్ని వర్గాలను దరిచేర్చిన ఆరాధ్యులు ఎన్.టి.రామారావు అని వారు కొనియాడారు. తదనానంతరం చంద్రబాబు ఎన్‌టిఆర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల ఆదరిస్తూ రాజకీయంగా పెద్ద పీట వేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న విజన్ ఉన్న నేత అన్నారు. గత 5 సంవత్సరాలలో సంక్షోభంలో పడ్డ రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తూ రాష్ట్ర పురో అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మహానేత చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిన కార్యకర్తలను నేతలు ఎప్పుడూ గుర్తుంచుకొని వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని, ఎవరూ నిరాశ నిస్పృహలకు లోను కావద్దన్నారు. కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని, కార్యకర్తల శ్రేయస్సే తమ మొదటి ప్రాధాన్యతగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి విభేధాలకు తావివ్వకుండా సంఘటితంగా పోరాడి విజయదుందుఃభి మోగించాలన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పార్టీ అధినేత ధ్యేయమని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేంద్ర ప్రభుత్వం అండతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలుస్తారన్నారు. పార్టీలోనెలకొన్ని అంతర్గత సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకొని అందరికీ ఆమోద్యయోగ్యంగా ముందుకు సాగుతామన్నారు. జిల్లా మహానాడులో తీర్మాణించిన పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. చంద్రబాబు విజన్‌తో ఇప్పటికే శ్రీసత్యసాయి జిల్లాలో పరిశ్రమలు, త్రాగునీరు, సాగునీరు, తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. శ్రీసత్యసాయి జిల్లాను ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చేందుకు తామందరూ కృషి చేస్తామన్నారు. శ్రీసత్యసాయి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తామంతా సమిష్టిగా పని చేస్తామన్నారు. మడకశిర నియోజకవర్గంలో 15 వేల కోట్లతో సోలార్ హబ్ రాబోతున్నదని, ప్రపంచంలో అంత్యంత ప్రతిష్ట కలిగిన యాపిల్ కంపెనీ సైతం మన జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గ చూపుతోందన్నారు. గతంలో కార్యకర్తలకు ఎదురైన పలు కేసులను మంత్రి నారా లోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రొద్దుతిరుగుడు పువ్వులాంటి కార్యకర్తలు, నేతలపై దృష్టి సారిస్తామని, పార్టీ శ్రేయస్సు కోసం నమ్మకంగా పని చేస్తున్న వ్యక్తులకు తాము అండదండగా ఉంటామన్నారు. ధర్మవరంలో నెలకొన్న పార్టీ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి సామరస్యంగా పరిష్కరించేందుకు తాము దృష్టిసారిస్తామన్నారు. చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో పయనిస్తూ ఎన్‌టిఆర్ ఆశయాల మేరకు పని చేస్తున్న యువనేత నారాలోకేష్ చేపట్టిన పాదయాత్ర పార్టీశ్రేణుల్లో నూతనోత్తేజాన్ని తీసుకువచ్చిందన్నారు. కార్యకర్తలు, నాయకులందరూ సంయమనంతో ముందుకు సాగాలని, పార్టీ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల 27న కడపలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర మహానాడుకు జిల్లా నుండి కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్యనేతలతో పాటు ఆ పార్టీ నాయకులైన పవన్‌కుమార్ రెడ్డి, హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ రమేష్, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, యువనేతలైన రామలక్ష్మణ్, టౌన్ కన్వీనర్ బి.రామాంజినేయులు, మడకశిరకు చెందిన డా.శ్రీనివాసమూర్తి, రత్నప్ప చౌదరి, ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, తెదేపా రాష్ట్ర మైనారిటీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫి తదితర నాయకులతో పాటు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## - జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్



కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరుగుతున్న దృశ్యం.

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము మే 24 ప్రభాతవార్త:**

గర్భస్థ,పిండ లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్న వారిపైచట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ హెచ్చరించారు శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లింగ నిర్ధారణ నిషేధచట్టం -1994 అమలుపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహాకమిటీ సమావేశాన్ని అడ్వైజరీ కమిటీ సభ్యులు( హిందూపురం)అదనపు జిల్లాజడ్జి కె.శైలజాతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ గర్భస్థ శిశువు నుకాపాడాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.వైద్యఆరోగ్యశాఖ, మహిళాభివృద్ధి,శిశుసంక్షేమశాఖ, మెప్మా, మునిసిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సమన్వయంతో పనిచేసి జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీపీఎన్ డిటి) చట్టంఅమలుకుపటిష్టమైనచర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళిక మరియు గుర్తించిన వివరాల నివేదికలను సంబంధిత అధికారుల లక్ష్య సాధన నివేదికలను ప్రతివారం తనకు సమర్పించాలని డిఎం హెచ్ఓ ను సూచిస్తూ కలెక్టర్ ఆదేశించారు. లింగనిర్ధారణపరీక్షలనిర్వహించిన స్కానింగ్ సెంటర్లను గుర్తించి వాటిని సీజ్ చేయడమే కాకుండా డాక్టర్లపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

### లింగ నిర్ధారణ నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలి

అదనపు జిల్లా జడ్జి కే శైలజ జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు సరిహద్దు ప్రాంతాల్లో జరగకుండా లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలని అదనపు జిల్లా జడ్జి (హిందూపురం) కె. శైలజ సూచించారు. జిల్లాకుసరిహద్దు కర్ణాటక ప్రాంతం ఉన్నందున పక్కజిల్లాలో లింగనిర్ధారణ పరీక్షలు చేయించే అవకాశం ఉందని దీనిపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. అలాగే సరిహద్దుల నడుస్తున్న స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. అంతకుముందు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూడిఎంహెచ్ఓ ను ఉద్దేశించి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన నివేదికలు పక్కాగా లేవని తనకు సమర్పించిన నివేదికలలో సమాచారం అసంపూర్తిగా ఉందని తెలియజేస్తూ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.సమీక్ష చేస్తున్న సమయంలో పూర్తి సమాచారం లేకపోతే ఎలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఉన్నఆసుపత్రులకు సంబంధించిన అవసరమైన అంశాలనువాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు నివేదికల ద్వారా అందించాల్సి న బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు.వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో చేపడు తున్న అనేకఅంశాలను నివేదికల ఆధారంగా జిల్లా కేంద్రంలో జరిగే సమావేశానికి హాజరయ్యేసమయంలోపూర్తిసమాచారంతో హాజరు కావాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఎలాంటి సమాచారం లేకుండా సమావేశాలకు హాజరైతే ఇకపై ఉపేక్షించడం జరగదని హెచ్చరించారు.ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అధికారి డా. ఫిరోజ్ బేగం, డిఐవోడా.శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నర్సింగ్ అధికారి వీరమ్మ, బత్తలపల్లి ఆర్డిటి డైరెక్టర్ డా.ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# రోజు ఇంటింటికి చెత్త సేకరణ చేపట్టాలి 4 >>

# జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తాం.

# బిసి మహిళా జడ్పి ఛైర్మన్‌గా ఓర్వలేక పోతున్నారా..

- తమకు రక్షణ కల్పించాలి : జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ
- ముందస్తు ప్రణాళిక మేరకే ఎమ్మెల్యేలు హంగామా.. - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



ఎస్‌పిని కలిసి వస్తున్న జడ్పి ఛైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం సిటి, మే 24 ప్రభాతవార్త**

జిల్లాలో ఒక బిసి మహిళ జడ్పి ఛైర్మన్‌గా ఉంటే కూటమి ఎమ్మెల్యేలు ఓర్వలేక పోతున్నారా అని జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ ప్రశ్నించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి ఛైర్మన్ ఛాంబర్‌లో టిడిపి ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై జిల్లా అడిషనల్ ఎస్పీకి శనివారం ఫిర్యాదు చేశారు. జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎంపి తలారి రంగయ్యలతోకలిసి వెళ్లి టిడిపి ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్‌లు తమ ఛాంబర్‌లోకి అక్రమంగా ప్రవేశించి తనను అవమానించేలా నా ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యవహరించేలా ప్రవర్తించారని, వారిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ రమణ మూర్తికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా ఈ నెల 21న తాను సమావేశంలో ఉండగా ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజులు తన వ్యక్తిగత ఛాంబర్‌లోకి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోను తొలగించడమే కాకుండా అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తన ఛాంబర్‌లో తనకు రాజకీయ గుర్తింపు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటంతో పాటు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాన్నారు. అయితే టిడిపి ఎమ్మెల్యేలు ముగ్గురు తన ఛాంబర్‌లోకి ప్రవేశించి ఫోటోలతో సంబంధం లేని జడ్పి సిఇఓపై అనుచితంగా దూషించారన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన తాను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నానని, తనకే రక్షణ లేనప్పుడు ఇక సామాన్య ప్రజానీకానికి కూటమి పాలనలో ఏ విధంగారక్షణ ఉంటుందో గమనించాలన్నారు. తన ఆత్మగౌరవానికి భంగం కలిగించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. టిడిపి ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్‌లు ముందస్తు ప్రణాళికతోనే జడ్పి ఛైర్మన్ ఛాంబర్‌లో హంగామా సృష్టించారని ఆరోపించారు. ముగ్గురు ఎమ్మెల్యేలు కాలర్ మైకులను పెట్టుకుని వెళ్లి అధికారులను బెదిరిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని తొలగించారన్నారు. వాస్తవానికి ఎమ్మెల్యేలు, ఎంపిలు జిల్లా పరిషత్‌లో సభ్యులు కాదని, గౌరవ సభ్యులు మాత్రమేనన్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉన్నప్పటికీ టిడిపి ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను విస్మరించి పబ్లిసిటీ కోసం జడ్పి ఛైర్మన్‌ను అవమానించేలా ఆమె ఛాంబర్‌లో వ్యవహరించారన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల జిల్లా పరిషత్ స్థానిక సంస్థలలో మెజార్టీ లేకున్నా అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొన్ని చోట్ల ఛైర్మన్లను దింపారని, జిల్లాలో అదే విధంగా చేయాలని ప్రయత్నించి విఫలమై బెదిరించే దోరణిలో కుట్ర చేశారని విమర్శించారు. జడ్పి ఛైర్మన్ ఛాంబర్‌లోకి వెళ్లిన ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఎంపి తలారిరంగయ్య మాట్లాడుతూ జడ్పి ఛైర్మన్ ఛాంబర్‌లో అనుచితంగా వ్యవహరించిన ముగ్గురు శాసన సభ్యులు కొత్తగా ఎన్నికైన వారేనని ఎక్కడ ఎలా వ్యవహరించాలి ముందుగా తెలుసుకోవాలన్నారు. జడ్పి ఛైర్మన్ ఛాంబర్‌లో ముగ్గురు ఎమ్మెల్యేలు వాడిన బాష, ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికే టీడీపీ పెద్దపీట

- తెలుగు తమ్ముళ్లకు ఘనమైన పండుగ ఈ మహానాడు
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,





మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి టౌన్, మే 24, ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణం సమీపంలో గల కప్పల బండ వద్ద ఏర్పాటు చేసిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షుడు అంజినప్ప అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా, ఎంపీ పార్థసారథి, పుట్టపర్తి ,రాప్తాడు , మడకశిర,కదిరి నియోజవర్గ ఎమ్మెల్యేలతోపాటు మిగతా 4లో...

# నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కళ్యాణదుర్గం డివిజన్‌కు సంబంధించి జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్‌సి, డిఎల్ఎన్‌సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో వున్న డాటెడ్ ల్యాండ్స్‌ను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి కళ్యాణదుర్గం మండలానికి సంబంధించిన 1 కేసుకు సంబంధించి విచారించి ఆమోదించడం జరిగింది. క్షేత్రస్థాయిలో తహశీల్దార్లతో ఆర్డీఒ కూర్చొని పనిచేయించాలన్నారు. కలెక్టరేట్‌లో సెక్షన్ల వారీగా ఈ ఫైల్స్ఎన్ని పంపించారు, ఎన్ని క్లియర్ చేశారు అనేది తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్‌కు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, కళ్యాణదుర్గం ఆర్డీఒ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తహశీల్దార్ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ, కలెక్టరేట్ ఈ సెక్షన్ డిటి ప్రభంజన్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట మృతుని బంధువుల ధర్నా



స్టేషన్ వద్ద ధర్నా దృశ్యం

హిందూపురం మే 24 ప్రభాతవార్త

ఈనెల 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈరన్న అనే యువకుడు మృతి చెందగా కారకులను గుర్తించి చర్యలు తీసుకోకుండా పోలీసులు నిర్లక్ష్యంగా



బాధితులతో చర్చిస్తున్న సిఐ

వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మృతుని బంధువులు, గ్రామస్తులు స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. మండలంలోని కగ్గల్లు చెందిన ఈరన్న(20) ఇళ్ల నిర్మాణం గుంటూరు షెల్ఫ్ లు పనిచేసేవాడు. ఈనెల 16న పని ముగించుకొని ద్విచక్ర వాహనంలో హిందూపురం నుంచి స్వగ్రామం వెళ్తుండగా కొట్నూరు గోరంట్ల మార్గంలో పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా హిందూపురం వైపు వస్తున్న ఒక కారు ఢీ కొట్టి వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంఘటన జరిగి వారం రోజులు గడిచిన కేసు విచారణలో పోలీసులు పట్టించుకోవడంలేదని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం ఇక్కడికి వచ్చారు. ఘటన జరిగిన పరిసరాల్లో సీసీ కెమెరాలు ఉన్నందున వాటిని పరిశీలించి ప్రమాదానికి కారణమైన వాహనం వివరాలు సేకరించి తమకు న్యాయం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మృతుని తల్లి, బంధువులు ధ్వజమెత్తారు. విషయం తెలుసుకున్న సీఐ రాజగోపాల్ నాయుడు బాధితులతో చర్చించారు. కేసు విచారణ సత్వరమే చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగారు. అక్కడి నుంచి వెళ్తూ కొట్నూరు చెరువు కట్టపై రాస్తారోకోకి దిగారు. ప్రధాన రహదారి కావడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలగింది. పోలీసులు లాఠీలతో చెదరగొడుతూ బలవంతంగా అక్కడి నుంచి పంపించి వేశారు.

# హత్య కేసు నిందితుడు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ మహేష్

హిందూపురం టౌన్ మే 24 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యువ న్యాయవాది ఎన్,ఎస్,యు,ఐ నాయకుడు సంపత్ కుమార్ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు ఈ మేరకు శనివారం హిందూపురం డిఎస్పి కేవీ మహేష్ తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన యువ న్యాయవాది సంపత్ కుమార్ గత ఏడాది మే 29వ తేదీ హత్యకు గురయ్యాడు. ఈ కేసులో తి2 నిందితుడైన నాగార్జునరెడ్డిని శనివారం హిందూపురం పోలీసులు బృందాలుగా ఏర్పడి కర్ణాటక రాష్ట్రం దేవనహళ్లిలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు హిందూపురం డిఎస్పిమహేష్ తెలిపారు. ఈ సమావేశంలో సి,ఐలు ఆంజనేయులు, కరీం, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బండి

డి. హిరేహాళ్, మే 24, ( ప్రభాతవార్త )



నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప నూతన గృహప్రవేశ వేడుకలు, సత్యనారాయణ స్వామి పూజల్లో పాల్గొన్నారు. రాయదుర్గం పట్టణంలోని గ్యాస్ గోడన్ ప్రాంతంలో కామయ్య వారి నాయకుల మహేష నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం కు మహేష్ దంపతుల ఆహ్వానం మేరకు శనివారం వాల్మీకి సంఘం అధ్యక్షులు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న సభ్యులు, మిత్రులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి పూజల్లో ఆయన పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు పుచ్చుకొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణం డీలర్ గా అందరితోనూ సఖ్యంగా మెలుగుతూ మంచి వ్యక్తిగా గుర్తింపు పొందడం ఎంతో అభినందనీయమని వాల్మీకి సంఘం అధ్యక్షులు మహేష్ ని అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు లాలెప్ప, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, గాజుల భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వివాహిత మృతి

డి. హిరేహాళ్, మే 24, ( ప్రభాతవార్త)



చికిత్స పొందుతూ మృతి చెందిన హనుమంతి (29)

రోడ్డు ప్రమాదంలో గాయపడి బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హనుమంతి (29) శనివారం మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు డి హిరేహాళ్ మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన బసవరాజు భార్య ఈనెల 17న గవిసిద్దేశ్వర కొండలలో కట్టెలు కొట్టి తీసుకోరాడానికి వెళ్ళి మోటారు సైకిల్ పై వస్తుండగా రోడ్డు ప్రమాదం సంభవించినట్లు ఎస్సై చెప్పారు. మోటార్ సైకిల్ లో వెనకాల కూర్చున్న మృతురాలు అదుపు తప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. చికిత్స పొందుతూ మృతి చెందగా మృతురాలి తండ్రి పాపయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరిగినది డి. హిరేహాళ్ ఎస్ ఐ చెప్పారు.

# భక్తుల నోట అంజన్న నామస్మరణం

డి. హిరేహాళ్, మే 24, (ప్రభాతవార్త )



మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల నోట ఆంజనేయస్వామి నామస్మరణం మారుబోగింది. శనివారం డి. హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజనేయ స్వామికి భక్తులు ప్రత్యేక పూజల నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వేకువ జామునే ప్రధాన అర్చకులు రామాంజనేయులు మరో అర్చకులు పవన్ తో కలిసి మూల విరాట్ ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని శుభ్రపరిచి మూలవిరాట్ ను ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామి వారి పూజలు ప్రారంభించారు. స్వామివారికి ఆకు పూజ, పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. భక్తులు స్వామివారి ఆలయ ప్రాంగణంలో నూనె దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదక్షిణలు అనంతరం అంజనీపుత్రుడికి మొక్కలు తీర్చుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. స్వామి వారి పూజల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి, సరిహద్దును ఉన్న కర్ణాటక లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఫీజుల వెసులుబాటు కల్పించాలి...!

ధర్మవరం,మే24(ప్రభాతవార్త)



మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో సమావేశం...!

ధర్మవరం పట్టణంలో శనివారం బీజేపీ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో మంత్రి ఆదేశాలతో బీజేపీ నాయకులు హరీష్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యాజమాన్యం, స్కూల్ హెడ్మాస్టర్లతో పలు ప్రత్యేక విషయాలు చర్చించడం జరిగింది. గత ప్రభుత్వంలో స్కూల స్థితిగతులను, కష్టాలను స్కూల్ యాజమాన్యం హరీష్ బాబుకి విన్నవించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ... విద్యార్థుల చదువు వారి భవిష్యత్తుకు దారని. విద్య వారి జీవితానికి స్ఫూర్తి దాయకం కావాలని. వారు స్కూళ్లను, మిమ్మలను నమ్మి సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారని. తల్లిదండ్రులు నమ్మకంతో మీ స్కూళ్లలో చేర్పించి ఉంటారు కనుక ఆ విద్యార్థులను మన బిడ్డలుగా భావించి, మంచి స్ఫూర్తితో వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని, ఫీజుల విషయంలో నియంత్రణను పాటించాలని, ఫీజుల పట్టికను స్కూలు బయట వేయాలని, పేద విద్యార్థులకు అందుబాటులో ఫీజులు కల్పించాలని, ఫీజులంటూ... విద్యార్థులను వారి తల్లిదండ్రులను పీడించకూడదన్నారు. విద్యార్థుల జీవితాలను కాపాడాల్సింది మీ బాధ్యతే అని మీరు గుర్తు పెట్టుకోవాలని, విద్యార్థులకు ఆట స్థలంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలనేదే మంత్రి సిద్ధాంతమని....ఆయన ఆశయమని, స్కూళ్లలో ఏ కష్టం వచ్చినా మంత్రి కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎవరికి లంచాలు గాని, డబ్బులు గానీ ఇవ్వకూడదని, అలా ఎవరైనా మిమ్మల్ని డిమాండ్ చేస్తే అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, మంత్రి సహాయ సహకారాలు ఎల్లవేళలా మీ పట్ల ఉంటాయని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు బస్సులో వస్తుంటారు, ఆ బస్సులు కండిషన్లో ఉండాలని ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికి మీరే బాధ్యత వహించాలని. కనుక బస్సుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులకు సౌకర్యవంతమైన బస్సు ఫీజులను కల్పించాలని, మంత్రి తరఫున హరీష్ బాబు వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మరియు హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన తిరంగ ర్యాలీ

- బెలుగుప్ప మండలంలో రెపరెపలాడిన జాతీయ పతాకం



ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ నేతలు, అధికారులు, ప్రజలు

బెలుగుప్ప, మే 24 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్ విజయవంతాన్ని పురస్కరించుకుని బెలుగుప్ప మండలంలో శనివారం నిర్వహించిన తిరంగ ర్యాలీ అంబరాన్ని అంటేలా ఉందని, రాజకీయ పార్టీలు, కుల మతాలకు అతీతంగా భారీఎత్తున ర్యాలీ చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మారెమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా మండలంలోని జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. భారత్ మాతాకి జై అంటూ నినాదాలు మండలంలో హోరెత్తాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మన దేశంజోలికి వస్తే ఏం జరుగుతుందో ప్రధాని నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్తో పాకిస్తాన్కు ప్రపంచానికే తెలియజేశారని, పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు మనపైకి దాడికి దిగిన శత్రుశేషాన్ని తిప్పి కొట్టడంతో వారి సైనిక వాయుస్థావరాలను దెబ్బకొట్టడం జరిగింది. ఈ ఘనత నిస్సందేహంగా మన సైనికులదే అన్నారు. ఈ ర్యాలీలో గోరంట్ల మండలంలో వీర మరణం పొందిన మురళీనాయక్ చిత్రపటాన్ని కూడా ఉంచిర్యాలీ నిర్వహించారు. మన దేశ శౌర్య పరాక్రమాలను ఘనంగా చాటిన సైనికులు త్రివిద దళాలు సంఘీభావంతో నిర్వహించిన తిరంగ ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన రావడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఎస్ఐ శివ, రీ సర్వే తహశీల్దారు సురేఖ, జనసేన నాయకులు సుధీర్, బిజెపి జిల్లా అధ్యక్షులు సుంకన్న, మనోహర్, నాగరాజు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాలలేక యువరైతు ఆత్మహత్య

బెలుగుప్ప, మే 24 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న మంజునాథ్ (ఫైల్ఫోటో)

బెలుగుప్ప మండల కేంద్రంలో శనివారం జి.మంజునాథ్(42) సన్/ఆఫ్ మల్లేశప్ప అప్పుల బాధ తాళలేక బాత్రూమ్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని అతని భార్య పద్మావతి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వివరాల మేరకు వ్యవసాయ భూమిని సాగు చేయడంలో అతని తండ్రి, అన్నను పొలాలను సాగు చేసి పెట్టుబడి కోసం ఇతరులతో అప్పులు చేసి పంట రాకపోవడం, ఈ వ్యవసాయం చేయడం వల్ల పూర్తిగా గత ఐదు సంవత్సరాల నుంచి నష్టపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఇప్పటిప వరకు వ్యవసాయం కోసం దాదాపు 30 లక్షలు అప్పులు చేసినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. ఇతనికి ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు. అందుకోసం ప్రభుత్వమే ఆర్థిక సాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# చంద్రబాబు పాలన కక్షపూరిత రాజకీయాలు, ఫ్యాక్షన్ను ప్రేరేపిస్తోంది..!

- మినీ మహానాడుల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలే అసంతృప్తి వెల్లగక్కుతున్నారు - ఐఏఎస్, ఐపీఎస్, విశ్రాంత అధికారులపై విచారణ పేరుతో ప్రభుత్వ వేధింపులు - జెడ్పీ ఛైర్పర్సన్లో ఛాంబర్లో మాజీ సీఎం ఫోటోపై ఎమ్మెల్యే అనైతికం - పొద్దుతిరుగుడు పూలలాంటి వారిని ఎందుకు చేర్చుకుంటున్నారో మంత్రి చెప్పాలి - విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కక్షపూరిత రాజకీయాలు, ఫ్యాక్షన్ను రెచ్చగొట్టేలా ఉందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ ఉరవకొండ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన నడుస్తోందని దుష్ట సాంప్రదాయాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నేత, మాజీ సీఎం జగన్ను ఏవిధంగా అయినా నిర్వీర్యం చేయాలని, అభాసుపాలుచేసి అవసరమైతే అరెస్టు చేయాలని ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. జగన్ అవినీతికి పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోయినా ప్రభుత్వం మొండిగా ముందుకెళుతూ బెదిరించి, భయపెట్టి తీసుకున్న వాంగ్మూలాల ఆధారంగా నియంతృత్వ పోకడలు అవలంభిస్తోందన్నారు. ప్రభుత్వ అధికారులైన ఐఏఎస్లు, ఐపీఎస్లు, విశ్రాంత అధికారులపట్ల కక్షగట్టి వ్యవహరిస్తూ తప్పుడు సాక్ష్యాలతో రిమాండ్లు, విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తుండటంతో రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్లు ప్రభుత్వంపట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ ఛాంబర్లోకి అనైతికంగా ప్రవేశించిన టీడీపీ ఎమ్మెల్యేలు అక్కడ మాజీ సీఎం ఫోటోపై నానా యాగిచేసి ం ా డ ీ ం ఐ జ ం ప్రదర్శించారని, నగర మేయర్ వసీంపట్ల కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇతర పార్టీల నుంచి వచ్చేవారందరూ పొద్దుతిరుగుడు పూలని, ఏ ఎండకు ఆ గొడుగు పడతారని, పవర్ ఎక్కడుంటే అక్కడికి వస్తుంటారని టీడీపీ జిల్లా మహానాడులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారని అలాంటప్పుడు తన నియోజవర్గంలో వైఎస్సార్సీపీ జెడ్పీటీసీలు, ఎంపీపీలను తన పార్టీలోకి ఎందుకు తీసుకున్నారని, పోలీసులపై ఆధారపడి రాజకీయం చేస్తూ ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులను బెదిరిస్తూ పార్టీలోకి చేరేలా ఎందుకు ఒత్తిడి తీసుకొస్తున్నారని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని సీఐలు వైఎస్సార్సీపీ నాయకులను స్టేషన్కు పిలిపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలే లక్ష్యంగా గ్రామాల్లో పలుకుబడి కల్గిన వైఎస్సార్సీపీ నాయకులను లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పోలీసుల బెదిరింపులు, నియోజకవర్గంలో సంఘ విద్రోహ కార్యకలాపాలు జూదం, మద్యం, ఇసుక దోపిడి గూరి ్చ ఇటీవల ఎస్పీను కలిసి వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో అలవిగాని హామీలిచ్చి గద్దెనెక్కి ఏడాది గడుస్తుండగా అప్పులు చేయడంతప్ప సంపద దృష్టి, సంక్షేమ కార్యక్రమాల అమలు లేకపోవడంతో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి ఉందని మినీ మహానాడుల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులే చంద్రబాబు పాలనపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు చరిత్రలో నిలిచిపోవాలని ప్రయత్నం చేస్తూ అమరావతిపై 2 నుంచి 3 లక్షల కోట్లు ఖర్చు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎం.నరసింహులు, పార్టీ పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు వి.గోవిందునాయక్, నాయకులు సి.పి.వీరన్న, ఎస్.తిప్పయ్య, ఏ.సి.ఎర్రిస్వామి, మల్లెల జగదీష్, మోనాలిసా, ఎం.బసవరాజు, ఆమిద్యాల రాజేష్, బి.యోగేంద్రరెడ్డి, డిష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోట నిర్మాణాలు అద్భుతం - కమీషనర్ జబ్బార్మియా



గుత్తి కోటను కమీషనర్ సందర్శిస్తున్న దృశ్యం

గుత్తి, మే 24 ప్రభాతవార్త

ఎన్నో రాజవంశాల పరిపాలన చూసిన గుత్తి కోట నిర్మాణాలు అద్భుతమని మున్సిపల్ కమీషనర్ జబ్బార్మియా పేర్కొన్నారు. శనివారం ఆయన కోటను సందర్శించారు. ఈ సందర్భంగా గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్చౌదరి కోటలో వున్న వ్యాయామశాల, చెరసాల, రాజుల నివాస ప్రాంతాలు, మురహరిరావు గద్దె తదితర నిర్మాణాల గురించి ఆయనతో పాటు పర్యాటకులకు వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఏనుగుశాల వద్ద యోగా దే నిర్వహించేందుకు పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కన్వీనర్ బాలకృష్ణచౌదరిని సన్మానించిన గోరంట్ల ముస్లింలు

గోరంట్ల, మే 24 ప్రభాతవార్త



కన్వీనర్ను సన్మానిస్తున్న ముస్లిం నేతలు

చౌదరి సాబ్ హమ్ లోగ్ పురా అప్కేసాత్ అంటూ గోరంట్ల మండలం ముస్లిం మైనార్టీ నాయకులు నూత నంగా మండల కన్వీనర్గా బాధ్యత లు చేపట్టిన బాల కృష్ణచౌదరికి మద్దతు తెలుపుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖామంత్రి ఎస్.సవిత ఆదేశాల మేరకు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరిని శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీలు ఘనంగా సత్కరించారు, పూలమాలలువేసి, స్వీట్లుపంచుకుని శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, అమానుల్లా, రఫీక్, ఉస్మాన్ఖాన్, జహీర్,వాటర్ప్లాంట్ కలీమ్బాష, సద్దామ్, సుబహాన్, దేశ్ముఖ్ సలీం భాష, సైపుల్లా, బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే గ్రామస్తులు పోలీసుల దృష్టికి తీసుకురండి...!

గ్రామస్తులకు ఎస్ఐ శ్రీనివాసులు సూచన....

ధర్మవరం రూరల్ మే 24 ప్రభాతవార్త



గొడవలకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు తెలుపుతున్న ఎస్ఐ శ్రీనివాసులు

మండల ప రిధి లో ని రావుల చెరువు గ్రా మం లో రూరల్ ఎస్ఐ శ్రీ ని వా సు లు తమ సిబ్బందితో క లి సి గ్రామస్తులతో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివా సు లు గ్రామస్తులతో మాట్లా డుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు గొడవలకు దూరంగా ఉండాలని, పేకాటకు మద్యానికి బానిస కాకూడ దని, వాటి వలన కలిగే దుష్ప్రయోజనాల గ్రామస్తులు ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో భాగంగానే సైబర్ క్రైమ్, మరియు ట్రాఫిక్ రూల్స్ పైన, డ్రోన్ కెమెరా, డయల్ 100 మరియు మహిళలపై జరిగే నేరాలపైన గ్రామస్తులకు అవగాహన కలిగించడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ గ్రామస్తులకు తెలిపారు.

# జిల్లా మహానాడులో తీర్మానాలు ఇవే

పుట్టపర్తి టౌన్, మే 24, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సమీపంలోని మామిళ్లకుంట క్రాస్ వద్ద ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టిడిపి మహానాడు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప పలు తీర్మానాలను ప్రవేశపెట్ట వాటిని జిల్లా మహానాడులో ఆమోదించారు. తొలుత హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా జిల్లా మహానాడులో అభినందించినట్లు తీర్మానించారు. అదేవిధంగా జిల్లా పారిశ్రామిక అభివృద్ధి, రహదారులు, మౌలిక సదుపాయాలపై తీర్మానాలు ప్రవేశపెట్టగా అందుకు ఆమోదం తెలిపారు. కార్యకర్తల సంక్షేమం, నూతన ఎన్టీఆర్ కాలనీలు, టిట్కో ఇల్లు పూర్తి చేయాలన్న అంశాన్ని తీర్మానించారు. భగవాన్ సత్యసాయి బాబా నూరువ జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షనియమన్నారు. 202526 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కార్మికులకు 150 రోజులు పని దినాలు కల్పించాలని, జగనన్న కాలనీల పేరు మార్పు, గుడిపల్లి రిజర్వాయర్ అభివృద్ధి, పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులకు నీరు నింపే కార్యక్రమం, బీసీలకు మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్స్ గర్ల్స్ అండ్ బాయ్స్ కు అదనంగా ఇవ్వాలని,ప్రతి నియోజకవర్గంలో చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో జిల్లా అధికారుల కార్యాలయాలకు స్థల సేకరణ చేయాలని తీర్మానించారు. అదేవిధంగా జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణం, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలను కలుపుతూ రింగ్ రోడ్ నిర్మాణం, బుక్కపట్నం చెరువులో ముంపు భూములకు పరిహారం అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలపై వైకాపా ప్రభుత్వం పెట్టిన రాజకీయ అక్రమ కేసులను ఎత్తివేయాలని జిల్లా మహానాడు కార్యక్రమంలో తీర్మానించారు. ఈ తీర్మానాలన్నిటిని కడపలో జరిగే రాష్ట్రస్థాయి మహానాడులో ప్రతిపాదించనున్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

పుట్టపర్తి రూరల్ మే 24 ప్రభాతవార్త :

పుట్టపర్తి మండల పరిధిలోని బత్తలపల్లి గ్రామంలో అనారోగ్యంతో నరసింహులు 52 అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు.గ్రామ సమీపంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్తుల వివరాలమేర ఇదేగ్రామానికి చెందిన నారాయణప్ప పెద్ద కుమారుడు నరసింహులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడనీ ఇతనికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు . 2.50 ఎకరాల వ్యవసాయ పొలం ఉన్నట్టు వ్యవసాయం చేసుకుంటూ, గొర్రెలను మేపుతూ కుటుంబ పోషణ చేసుకునేవాడని తెలిపారు. శనివారం మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో కడుపునొప్పి తాళలేక ప్రాథమిక పాఠశాల నందు గల చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్చే సన్మానం



నేషనల్ హైవే కర్ణాటక రీజినల్ ఆఫీసర్ను సన్మానిస్తున్న నాగళ్లిరాజు

డి.హిరేహాళ్ 24 ప్రభాతవార్త :

కర్ణాటక నేషనల్ హైవే రీజినల్ ఆఫీసర్ బృహమానకర్ను ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్ నాగళ్ళి రాజు సన్మానించారు. శనివారం రాత్రి డి. హిరేహాళ్ మండల కేంద్రంలో జాతీయ రహదారి 150 ఏ వెహికల్ అండర్ పాస్ ప్రాంతంలో నాగళ్ళి తెదేపా తమ్ముళ్లతో కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ జాతీయ నిర్మాణం పనులను పరిశీలించేందుకు మండల కేంద్రం కు విచ్చేసిన నేపథ్యంలో రీజనల్ ఆఫీసర్ ను వారు కలుసుకొని వాహనాల అండర్ పాస్ విషయాలు చర్చించి అనంతరం సన్మానించారు. ఈ వాహనాల అండర్ పాస్ మండల పరిధిలో గ్రామాలతో పాటు, కర్ణాటక ప్రాంతంలోని బసాపుర, తుమటి ప్రాంతాలతో పాటు దాదాపు 35 గ్రామాలను కలుపుతూ ఇటు సండూరు అటు హోస్పేట్ తో పాటు మహారాష్ట్రకు వెళుతున్న సందర్భంగా వాహనాల అండర్ పాస్ ఎత్తు, వెడల్పు పెంచాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎంపీలు, మంత్రులు, అధికారులను స్థానిక రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, బళ్లారి ఎంపీ తుకారాం లతో కలిసి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని వారు ఈ సందర్భంగా రీజినల్ ఆఫీసర్ కు తెలుపుతూ వాటి నకుళ్లను చూపుతూ నాగలి వివరించడం జరిగింది. తమ న్యాయమైన కోరికను పరిష్కరించేందుకు రిసీవ్డ్ ప్లాన్ అప్రూవల్ వస్తుందని తమరు చెప్పినందుకు తమకు హామీ ఇచ్చినందుకు ఆనందిస్తున్నామని నాగళ్ళి రీజినల్ ఆఫీసర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల పరిధిలోని పలువురు తెలుగు తమ్ముళ్ల పాల్గొన్నారు.

03ATP24_03ATP24.qxd 24-05-2025 PM 11:00 Page 1



# బిల్లు చెల్లించిందే రూ.5.36 కోట్లు

- 9 కోట్ల అవినీతికి ఆస్కారం ఎక్కడ
- బిల్లు చెల్లించమని ఒత్తిడి తెస్తోంది నీవు కాదా
- మీ పాలనలో అభివృద్ధిపై స్వేత పత్రం విడుదల చేయండి
- వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర

**అనంతపురం సిటీ, మే 24 ప్రభాతవార్త**

వైసిపి హయాంలో అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డు బయోమైనింగ్‌కు బిల్లు చెల్లించిందే రూ.5.36కోట్లని మరి రూ.9 కోట్ల అవినీతికి ఎక్కడ ఆస్కారం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో కార్పోరేటర్లతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం నగర పాలక సంస్థ డంపింగ్ యార్డు బయోమైనింగ్‌లో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మేయర్ మహ్మద్ వసీంలు రూ.9 కోట్లు అవినీతికి పాల్పడ్డారంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన విమర్శలను ఖండించారు. వైసిపి హయాంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వచ్చాంధ్ర కార్పోరేషన్ ద్వారా రూ.23 కోట్లతో అనంతపురం డంప్ యార్డులో బయోమైనింగ్ చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.9.58 కోట్లు బిల్లుల చెల్లింపులు జరిగాయన్నారు. వైసిపి హయాంలో రూ.5.36 కోట్లు మాత్రమే బిల్లు చెల్లించగా దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్యే అయ్యాక రూ.4.22 కోట్లు చెల్లింపులు జరిగాయన్నారు. వాస్తవాలను దాచిపెడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు చేస్తూ తన అవినీతిని కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాస్తవానికి డంపింగ్ యార్డు బిల్లుల చెల్లింపుపై ఆరోపణలు చేయడంతో నగర మేయర్ వసీం పూర్తి స్థాయిలో విచారణ జరిపించిన తర్వాతనే బిల్లులు చెల్లించాలని స్వయంగా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బయట బయోమైనింగ్‌లో అవినీతి జరిగిందని మాట్లాడుతారని, లోపల మాత్రం బయోమైనింగ్ బిల్లులు చెల్లించారంటూ ఆయన మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేశారు. 11 నెలల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై స్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డులో అవినీతి జరిగిందని మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమావేశాలలో బిల్లులు చెల్లించాలని ఎందుకు కోరుతున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని సూచించారు. వైసిపి మహిళా విభాగం నగరాధ్యక్షురాలు సాకే చంద్రలేఖ మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో పేదలు నివశించే అంబేద్కర్ నగర్ వంటి ప్రాంతాలలో కోట్ల రూపాయల అభివృద్ధి సాధ్యమైందన్నారు. 40 ఏళ్లలో చేయని అభివృద్ధి ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిందన్నారు. కార్పోరేటర్ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు తన పాలన పట్ల నమ్మకం ఉంటే వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన ముగ్గురు కార్పోరేటర్లతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సూచించారు. సమావేశంలో కార్పోరేటర్లు కమల్‌భూషన్, శ్రీనివాసులు, దుర్గాదేవి, సంపంగిరామాంజినేయులు, వైసిపి నేతలు దాదాఖలందర్, రామచంద్ర, సాకే కుళ్లాయి స్వామి, లక్ష్మన్న, కాకర్ల శీన పాల్గొన్నారు.

# ఆరు రోజుల్లో రిటైర్మెంట్...!

- ఓడిఎస్ టిఓ మూడున్నర నెలలుగా సస్పెన్షన్‌లోనే
- వాణిజ్య పన్నుల శాఖలోని ఓ డిఎస్ టిఓ పరిస్థితి

**అనంతపురం న్యూటౌన్, మే 24 ప్రభాతవార్త**

మరో ఆరు రోజుల్లో ఆ అధికారి పదవీ విరమణ పొందనున్నారు. అయితే తనకు పోస్టింగ్ కేటాయించాలని ఉన్నతాధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ స్పందించకపోవడం గమనార్హం.

వాణిజ్య పనుల శాఖ అనంతపురం డివిజన్‌లోని అనంతపురం సర్కిల్ 2 కార్యాలయంలో పనిచేస్తున్న డిఎస్ టిఓ సుబ్బరాయుడు ఒక ఘటనలో ఫిబ్రవరి 10న సస్పెన్షన్ అయ్యారు. ఆయన మరో ఆరు రోజుల్లో (ఈనెల 31వ తేదీ) పదవీ విరమణ పొందనున్నారు. అయితే తనకు పోస్టింగ్ కేటాయించాలని గత మూడున్నర నెలలుగా ఉన్నతాధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మరో ఆరు రోజుల్లో పదవీ విరమణ పొందే ఆయనకు ఈ నెలాఖరులోపు పోస్టింగ్ ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నాతాధికారులదే. కానీ ఇంతవరకు ఉన్నతాధికారులు పోస్టింగ్ ఇవ్వడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా హిందూపురం సర్కిల్లో పనిచేస్తున్న ఒక సిటిఓ, మరో నలుగురు డిఎస్ టిఓల మధ్య వర్గ పోరు, అంతర్గత విభేదాలతో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడంతో ఉన్నతాధికారులు విచారణ చేసి వారందరిని ఫిబ్రవరి 25న సస్పెన్షన్ చేయడం జరిగింది. ఆ ఐదు మంది అధికారులకు సస్పెన్షన్ ఎత్తివేసి పోస్టింగ్ కేటాయించాలని జిల్లా అధికారులు కూడా రాష్ట్ర ఉన్నత అధికారులను కోరినట్లు తెలిసింది. కానీ ఇంతవరకు సస్పెన్షన్ ఎత్తివేయకపోవడంతో ఆ ఐదుగురు అధికారులు పోస్టింగుల కోసం ఉన్నతాధికారులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. మరో ఆరు రోజుల్లో పదవీ విరమణ పొందే అధికారికి అప్పటి లోపు పోస్టింగ్ ఇస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# నగర శివారు ప్రాంతాల్లో డ్రోన్లతో నిఘా



డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేసిన దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాలతో అనంతపురం శివారు ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా వేశారు. స్థానిక శ్రీనగర్‌కాలనీ శివారు ప్రాంతంలో సిఐ కనుమూరి సాయినాథ్ పర్యవేక్షణలో 4వ పట్టణ పోలీసులు నేరాలకు చెక్ పెట్టారు. ఓపెన్ డ్రింకింగ్, పేకాట, గంజాయి సేవించడం, ఈవ్‌టీజింగ్, తదితర నేరాలు జరగకుండా నిర్మానుష్య, బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్లు పంపి నిఘా ఏర్పాటు చేశారు.

# స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**అనంతపురం న్యూటౌన్, మే 24 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిషేధ దినోత్సవం పురస్కరించుకొని శనివారం అనంతపూర్ రూడ్ సేటిలో యువతకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిబిఐ హైదరాబాద్ రీజనల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ వి.చంద్రమోళి హాజరై మాట్లాడుతూ.. యువత పొగాకు తాగడం నిషేధించాలని పొగాకు తాగడం వలన శరీరంలో ఉన్న గుండె, కాలేయము, అవయవాలు దెబ్బతింటాయని కావున పూర్తిగా నిషేధించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. అలాగే యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి అనంతపురం నగరంలో రూడ్ సేటి యువతి యువకులకు ఎన్నో రకాల ట్రైనింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కార్యాలయ ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ రూడ్ సేటి డైరెక్టర్ శ్రీ సత్య సాయి డైరెక్టర్, సిఐడిబిఐ, అసిస్టెంట్ మేనేజర్ డా.శివకుమార్ మేరా యోభారత్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

# మోడల్ డీఎస్సీ నిర్వహించడం హర్షనీయం

- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ



మోడల్ డీఎస్సీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం వైద్యం మే 24 ప్రభాతవార్త**

ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేసిన మోడల్ డీఎస్సీ హర్షనీయం అని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు శనివారం స్థానిక ఇంటల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహించడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకమైన మెగా డీఎస్సీ 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా నిరుద్యోగులల పాలిట వరంలా మారింది దీనికి అనుసంధానంగా అనంతపురం జిల్లాలోని సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ ఈ మోడల్ డీఎస్సీని ఏర్పాటు చేసి వచ్చే నెలలో జరిగే డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో ఒక ధైర్యాన్ని నింపడానికి కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. మొదటి సారి డీఎస్సీ పరీక్షను ఎదుర్కొనేవారు ఈ మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ మోడల్ డీఎస్సీ పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలపారు. ఎస్సార్ ఎడ్యుకేషన్ సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగుల పాలిట వరం లాంటి మెగా డీఎస్సీ అభ్యర్థుల్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా మోడల్ డీఎస్సీని నిర్వహించడానికి ఎంతో శ్రమించామని, అనేక పోటీ పరీక్షలైన డీఎస్సీ గ్రూప్స్ మరియు కానిస్టేబుల్ లాంటి పరీక్షలకు ప్రశ్నాపత్రాలు తయారుచేసిన వంటి ప్రొఫెసర్ మేధావులచే ఈ మోడల్ క్యూస్షన్ పేపర్ ను తీర్చిదిద్దడం జరిగిందని. అనంతపురం జిల్లాలోని నగరంలోని ఇంటెల్ ఇంజనీరింగ్ కాలేజ్, గుంతకల్ పట్టణంలోని శ్రీశైల భ్రమరాంబిక డిగ్రీ కాలేజ్ రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు రెండు వేల మంది మంది పైచిలుకు అభ్యర్థులు ఈ మోడల్ డీఎస్సీ పరీక్షలు రాశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి చాందిని,సహాయ కార్యదర్శి జగ్గా రఘు, శ్రీ రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి శివ ,ట్రెజరర్ రవీంద్ర ఏఎస్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు ఏం.అలీ సాబ్, కే.మహేంద్ర, ధోని ధనుంజయ పాల్గొన్నారు.

# ఇంటిట చెట్టు ఊరంతా వనం: ఎంపీపీ సునీత



పర్యావరణ పై ప్రతిజ్ఞచేస్తున్న ఎంపీపీ,అదికారులు

**బుక్కరాయసముద్రం మే 24 ప్రభాతవార్త**

ఇంటిట చెట్టు ఊరంతా వనం ప్రతి ఒక్కరు చెట్లను నాటుదాం కాల్యూషాన్ని నివారిద్దామని ఎంపీపీ దాసరి సునీత అన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రానున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5న) పురస్కరించుకొని ఈ నెల 22 తారీకు నుండి జూన్ 5 వరకు పర్యావరణం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ వర్షాకాలం ప్రారంభమౌతున్నది ప్రతి ఒక్కరు తప్పని సరి చెట్టును నాటి వాటిని సంరక్షించాలన్నారు.మొక్కలను నాటితే సరిపోదు వాటి సంరక్షణకూడ భాద్యతకూడ తీసుకోవాలన్నారు.కరోనా సమయంలో ఆక్సిజన్ అందుబాటులో లేక ఎంతోమంది మరణించారని గుర్తుచేశారు, అలాంటి పరిస్థితి రానివ్వకుండ ముందుజాగ్రతతో మొక్కలను నాటాలని,ప్లాసిట్ వాడితే కలిగే నష్టలను గురించి వివరించి ప్రజలకు తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి పర్యావరణ సంరక్షణకై సిబ్బంది,ప్రజలతో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపడిఓ సాల్మన్‌రాజ్,ఈఓఆర్డి సదాసివా,పంచాయితీ కార్యదర్శి పెద్దశ్రీనివాసులు,బుల్లే నారాయణస్వామి,సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి, ఎంఆర్‌పియస్ నాయకులు చిన్న ఆంజనేయులు పంచాయితీ,సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

# బాలికల కోసం ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు

- హాస్టల్ ఇన్‌చార్జ్ టీచర్ శిరీష



కెజిబివి టైఫ్-4 బాలికల వసతి గృహం

**శింగనమల, మే 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత బాలికల కోసం ప్రత్యేక వసతి గృహం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వెనక ఏర్పాటు చేస్తున్నట్లు కెజిబివి టైఫ్-4 హాస్టల్ ఇన్‌చార్జ్ టీచర్ శిరీష తెలిపారు. శనివారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేక చొరవతో శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అనుబంధంగా కెజిబివి టైఫ్-4 ప్రత్యేకంగా బాలికల కోసం వసతి గృహం ఏర్పాటు చేసినట్లు ఈ వసతి గృహంలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువు బాలికలకు వసతి సౌకర్యం అందిస్తామన్నారు. ఈ వసతి గృహంలో 110 సీట్లు కలవని, శింగనమల హైస్కూల్లో, ఇంటర్‌మీడియెట్ చదువుతున్న విద్యార్థినీలకు అనుకూలంగా ఉంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని మండల పరిధిలోని 6 నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థినీలు ఉపయోగించుకోవాలన్నారు. ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు కూడేరు మండలం బ్రాహ్మణపల్లి ఎన్‌సిసి క్యాంపులో ఎన్‌సిసి కేడెట్లకు శనివారం సైబర్ మోసాలపై అనంతపురం సైబర్ విభాగం పోలీసులు అవగాహన కల్పించారు. ప్రస్తుతం చోటు చేసుకుంటున్న పలు సైబర్ నేరాలపై నిపుణులైన సైబర్ సెల్ పోలీసులు వివరించారు. ముఖ్యంగా కొరియర్ పేరుతో జరిగే మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటిపి మోసాలు, ఫేక్‌లోన్ యాప్స్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ మోసాల గురించి క్షుణ్ణంగా వివరిం చారు. సైబర్ నేరానికి గురికాకుండా వుండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసు కోవాలి, నేరం జరిగిన పక్షంలో 1930కు ఏ విధంగా ఫిర్యాదు చెయ్యాలి, తదితర విషయాలపై కేడెట్లను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పోలీస్ సైబర్ సెల్ సిబ్బంది షెక్షావలి, మెర్సీ, ఎన్‌సిసి కేడెట్లు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

**అనంతపురం రూరల్, మే 24 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన బోనగిరి చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు చైతన్య కుమార్ రెడ్డి వివాహ వేడుకలు శనివారం రుద్రంపేట లోని వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఈ వివాహ వేడుకలకు స్థానిక మండల నియోజకవర్గ నాయకులతో కలిసి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ, మండల, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మాణిక్యరావు



మెడికల్ కళాశాలలో యోగా చేస్తున్న ప్రిన్సిపల్ మరియు విద్యార్థులు

**అనంతపురం వైద్యం మే 24 ప్రభాతవార్త**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మణిక్యరావు అన్నారు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మెడికల్ కళాశాలలో పీజీ విద్యార్థులు సిబ్బందితో కలిసి ఆయన యోగ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కనీసం ఒక గంటపాటు యోగా చేయడం ద్వారా శారీరక స్థిరత్వం లభిస్తుందని ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో రేడియాలజీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ సురేష్, అనాటమీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, ఫోరెన్సిక్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్లు పద్మ శ్రావణి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ నీరజ, డాక్టర్ కనపర్తి స్వాతి,డాక్టర్ జగదీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు మాలథియాన్ స్ప్రేయింగ్

ద్రావణాన్ని పిచికారి చేస్తున్న దృశ్యం



**అనంతపురం వైద్యం మే 24 ప్రభాతవార్త**

దోమల నియంత్రణ కోసం జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్రాంతీయ ఆరోగ్య కార్యకర్తల శిక్షణ వసతి గృహంలో మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు. విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు దోమలు అందించిన కోసం దోమతెరలు వాడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య , ప్రాంతీయ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ యశోదమ్మ,, సీనియర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లప్ప,అర్బన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్, సూపర్వైజర్లు నూరు బాషా, శ్రీధర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఉపాది కూలీల బిల్లులు మంజూరు చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్



కూలీలతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**శింగనమల, మే 24 ప్రభాతవార్త**

సిపిఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని కొరివిపల్లి గ్రామంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబుళపతి, టెక్నికల్ అసిస్టెంట్ సరస్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. గత 10 వారాలుగా పని చేసిన కూలీలకు ఇంత వరకు ఉపాధిహామీ బిల్లులు మంజూరు కాలేదని కష్టించి పని చేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లింపు లేకుండా వెంటనే కూలీలఖాతాల్లో జమా చేయాలని సిపిఐ కార్మిక సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉపాధిహామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, కూలీ రోజుకు రూ.700 అందేలా చూడాలన్నారు. కూలీలకు పనిముట్లు పంపిణీ చేయాలన్నారు. తార్పలిన్ పట్టలు, మెడికల్ కిట్లు, మజ్జిగ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, కుళ్లాయిస్వామి, వీరనాప్ప, ఓబులేసు, దస్తగిరి, గంగేశ్వరి, నారాయణమ్మ, తిరుపాలు, నజీపు పాల్గొన్నారు.

# టిప్పర్ సీజ్



**శింగనమల, మే 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కల్లుమడి గ్రామ సమీపంలో పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సినిమా ఎగ్జిబిటర్ల నిర్ణయం హర్షనీయం

కే ఎల్ పి మూవీస్ నిర్మాత కాయగూరల లక్ష్మీపతి

**అనంతపురం వైద్యం మే 24 ప్రభాతవార్త**

సినిమా ఎగ్జిబిటర్ల బంద్ నిర్ణయం ఉపసంహరణ హర్షనీయమని కె ఎల్ పి మూవీస్ నిర్మాత కాయగూర లక్ష్మీపతి ఒక ప్రకటనలో అన్నారు .పవన్ కళ్యాణ్ సినిమా విడుదల సందర్భంగా ఎగ్జిబిటర్ల సినిమా హాళ్ల బంద్ నిర్ణయం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పరిశ్రమ పట్ల పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో కూటమి ప్రభుత్వం తో సమన్వయం చేసి సినిమా పరిశ్రమకు అండగా నిలుస్తున్న తరుణంలో పవన్ కళ్యాణ్ సినిమా విడుదల సమయంలో ఇలాంటి నిర్ణయం చేయడం మంచిది కాదని అన్నారు. గత ప్రభుత్వంలో సినిమా పరిశ్రమ పట్ల గత పాలకులు చేసిన నిర్లక్ష్య ధోరణి మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఏది ఏమైనా సినిమా హాల్ బంద్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొన్న ఎగ్జిబిటర్లు కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన కురుకుంట పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న సర్దార్ వలి

**అనంతపురం రూరల్, మే 24 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కురుకుంట పంచాయతీ గ్రేడ్ 2 కార్యదర్శి సర్దార్ వలి, స్థానిక నాయకులతో శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగుచర్యలు తీసుకొని గ్రామంలోని నాయకులకు కలుపుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నూతన కార్యదర్శికి తెలియజేశారు. ఈ సందర్భంగా సర్దార్ వలి మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ 2గా ప్రమోషన్లు కల్పించడం తో అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామపంచాయతీ కార్యదర్శిగా నియమించడంతో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పుష్ప గుచ్చాం అందజేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే సూచనల మేరకు కురుకుంట పంచాయతీలో ఎటువంటి సమస్యలు తలెత్తుకుండా గ్రామంలోని అందర్నీ కలుపుకొని గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేసి ఆ సమస్యల పరిష్కారానికి పాటు పడాలని నూతన కార్యదర్శి అయిన సర్దార్ వలికి తెలియజేశారువు. పంచాయతీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి స్థానిక నాయకులను కలుపుకొని కృషి చేయడం జరుగుతుందని నూతన కార్యదర్శి సర్దార్ వలి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు నారాయణస్వామి పాల్గొన్నారు.

# బిల్లింగ్ రిసిప్ట్ 100 శాతం వసూలు అవుతున్నాయి

- ట్రాన్స్‌కో ఏఇ పల్లవి

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**



డి-5 పవర్‌స్టేషన్ ఏఇ మునిరాజ్

జిల్లా కేంద్రంలో శ్రీనివాసనగర్ ఏరియాలో వున్న డి-2 ట్రాన్స్‌కో ఉపకేంద్రం నుండి వినియోగదారులకు సరఫరా అవుతున్న పవర్ సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్ పల్లవి అనేక అంశాలను వెల్లడించారు. ఈ ట్రాన్స్‌కో ఉపకేంద్రం నుండి వినియోగిస్తున్న నెలసరి పౌర సప్లై బిల్లులు దాదాపు 50 లక్షల రూపాయల వరకు బిల్లింగ్ అవుతుందన్నారు. ఈ బిల్లింగ్‌లో దాదాపు 95 శాతం వరకు రిసిప్ట్ అవుతుందని ఏఈ పల్లవి తెలిపారు. ఈ ట్రాన్స్‌కో ఉపకేంద్రం పరిధిలో గృహ సరఫరాకు సంబంధించి వినియోగదారుల సంఖ్య 20,633 మీటర్లు వున్నాయని, అందుకు సంబంధించి బిల్లింగ్ సమానంగా రిసిప్ట్ అవుతుందన్నారు. అలాగే వ్యాపార లావాదేవీల వినియోగదారుల సంఖ్య 953 మంది వున్నారని వాటికి సంబంధించి 1,67,044 రూపాయల రిసిప్ట్ అవుతుందన్నారు. అలాగే వారి పరిధిలో నిర్వహిస్తున్న మాల్స్‌కు సంబంధించి 30 లక్షల వరకు రిసిప్ట్ అవుతోందన్నారు. ప్రజెంట్ వినియోగదారులు ఏ నెలకు ఆ నెల బిల్లు చెల్లించడంలో మెరుగుపడిందని ఆన్‌లైన్ సౌకర్యాలతో బిల్లులు రాగానే చెల్లిస్తున్నారన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం కరెంటు కోతలు లేకుండా నాసిరకం కరెంటు లేకుండా మెరుగైన కరెంటు అందిస్తున్నామన్నారు. వర్షం కారణంగా ఉరుములు మెరుపులు వల్ల కరెంట్ అంతరాయం కలిగిన వెంటనే తమ సిబ్బంది ఆ ప్రాంతాలకు వెళ్లి వినియోగదారులతో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా కరెంటు సరఫరా అవడానికి అందుబాటులో వుంటూ కరెంటు అంతరాయం కలగకుండా చూస్తున్నారని ఏఇ పల్లవి తెలిపారు. అలాగే బళ్లారి రోడ్డుకు అనుగుణంగా వున్న డి-5 పవర్ స్టేషన్ పరిధిలో కమర్షియల్, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యకలాపలకు ఉపయోగపడే విద్యుత్ మీటర్లు తదితర పరిశ్రమలకు సంబంధించి మొత్తం 43,278 విద్యుత్ కనెక్షన్లు వున్నాయని వీటి ద్వారా వస్తున్న బిల్లింగ్, అందుకు అనుగుణంగా వచ్చే రిషిప్ట్ మొత్తం 99 శాతం వరకు వసూల్ అవుతున్నాయని డి-5 అసిస్టెంట్ ఇంజనీర్ మునిరాజ్ పేర్కొన్నారు.

# అమర జవాన్ జ్ఞాపకార్థం స్థూపం నిర్మాణం



ఏర్పాటు చేసిన స్మారక స్థూపం

**అనంతపురం కల్చరల్, మే 24 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని హెచ్‌ఎల్సీ కాలనీలో మాజీ సైనికుల అసోసియేషన్‌కు కేటాయించిన స్థలంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన అమర జవాన్‌లు కల్లితాండాకు చెందిన మురళీ నాయక్,నార్పల మండలం సుబ్బయ్యలు భారత పాకిస్తాన్ యొక్క యుద్ధ వాతావరణంలో వీరమరణము చెందినారు. వీరి జ్ఞాపకార్థం జిల్లాలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం అమర జవానుల స్మారక స్థూపం నిర్మించబడినది.ఈ నిర్మాణంలో జిల్లా మాజీ సైనికుల ప్రెసిడెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ పి.విశ్వేశ్వరరావు, సురేంద్ర, మురళి, పెద్దారెడ్డి, రమేష్‌రెడ్డి, ముస్తఫా, నల్లపరెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గరీబ్ క దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పేద ప్రజలకు ఆర్థిక సాయం



సహాయం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, మే 24 ప్రభాతవార్త**

నగరంలోని గరీబ్ క దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు,అనాధలకు సేవాకార్యక్రమంలో భాగంగా శనివారం ఒక అనాధ అమ్మాయి పెళ్లి కోసం 7500 ఖరీదు గల ముడి సరుకులు సహాయంగా అందించడం జరిగింది. కరెంట్ ఆఫీసులో పనిచేస్తున్న ఎస్ఎం భాషా తమ దాతృత్వంతో ఈ సహాయాన్ని ట్రస్ట్ ద్వారా అందించారు మరియు ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ భాషా, ఉపాధ్యక్షులు పఠాన్ మసూద్ ఖాన్, క్రేన్ ఒక్కపొడి అలీమ్, చికెన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియెట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**అనంతపురం న్యూటౌన్, మే 24 ప్రభాతవార్త**

2025-26 విద్యా సంవతసమ్మునకుగాను ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల కళాశాల(బాలురు) గొల్లలదొడ్డిలో గల ఎంపిసి, బైపిసి, సిఇసి గ్రూపులలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశమునకుగాను 2024-25 విద్యా సంవత్సరములో ఎస్ఎస్‌సిలో ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థుల దరఖాస్తులు కోరుతున్నట్లు, ఆసక్తి గల గిరిజన బాలురు ఇతర వివరాల కొరకు 9885369070, 8978239363, 8341603090లో సంప్రదించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల కళాశాల (బాలురు) గొల్లలదొడ్డి (గుత్తి) కోరారు.

04ATP13_04ATP13.qxd 24-05-2025 PM 10:56 Page 1



# జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తాం

## అనంతపురం పార్లమెంటు సభ్యులు, అర్బన్ ఎమ్మెల్యే సంయుక్త ప్రకటన



విశ్రాంతి ధామం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌లు

**అనంతపురం వైద్యం మే 24 ప్రభాతవార్త**

జిల్లా కేంద్ర ఆస్పత్రి అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చి రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించే లాగా కృషి చేస్తామని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ లు అన్నారు. రూ.74 లక్షలు ఎంపీ నిధులతో స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నిర్మించే విశ్రాంతి ధామం భూమి పూజ కార్యక్రమాన్ని శనివారం ఎంపీ ,ఎమ్మెల్యే సంయుక్తంగా ప్రారంభించారు అనంతరం వారు శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రోగి సహాయకులు ఉండడానికి విశ్రాంతి ధామం ఏర్పాటు చేస్తున్నామని ఇది పూర్తి అయిన వెంటనే నామమాత్రపు ధర చెల్లించే లాగా డార్మెంటరీ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అందులో భాగంగా ఆస్పత్రి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకువస్తామని అన్నారు. ప్రతిరోజు 2000 పైచిలుకు ఓపీలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వస్తున్నాయని 1200 మంది పైగా రోగులు ఇన్ పేషెంట్గా ఉంటున్నారని అలాంటి వారికి సహాయకంగా వచ్చేవారు చెట్ల కింద ఆరుబయట పేద తీరటం గమనించి ఎంపీ నిధులతో విశ్రాంతి దామాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. గత నెలలో తల్లిపాల బ్యాంకు తో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మినరల్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగి సహాయకుల నిమిత్తం నిర్మించే విశ్రాంతి ధామంలో టాయిలెట్స్, బెంచీలు, ఫ్యాన్లు టీవీ లాంటి సౌకర్యాలను సైతం ఏర్పాటు చేస్తామని ఎంపీ తెలిపారు . అత్యాధునిక సౌకర్యాలతో కూడిన సెంట్రల్ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆహుడా చైర్మన్ టిసి వరుణ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ ,ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా. కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. మాణిక్యరావు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, డిప్యూటి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా. హేమలత, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, తెలుగుదేశం, బిజెపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికే టీడీపీ పెద్దపీట

**మొదటిపేజి తరువాయి...** మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని భావించి పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యకర్తలకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చిన గొప్ప వేదిక మహానాడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరో వైపు అభివృద్ధి లో ఇతర రాష్ట్రాలకు దీటుగా ఎపి ని ముందుకు తీసుకుపోతున్న పోతున్న సిఎం చంద్రబాబు గారికి, కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ యువ గళం పాదయాత్రతో యువకుల్లో ఆత్మస్థైర్యం నింపి వైసిపి గుండెల్లో భయం పుట్టించిన ఏకైక నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. కోటి మందికిపైగా సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయపార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తకు రూ.100 సభ్యత్వం తో రూ . 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చింది అన్న నందమూరి తారకరామారావు అయితే ప్రజాపాలనలో దశా దిశ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలం నుంచి కన్వీనర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహానాడు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పెద్ద ఎత్తున బోజన సదుపాయాన్ని ,త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

# రేషన్ సరుకులు నాణ్యతగా ఉండాలి

-క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

రేషన్ సరుకుల నాణ్యత బాగుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్‌బ్యాక్ పై ఎఫ్‌పి షాప్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీలు, ఎండియు ఆపరేటర్లతో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ పంపిణీ ప్రభుత్వ ప్రాధాన్యత పథకమని, ఇది క్షేత్రస్థాయిలో బాగా అమలు అవ్వాలని, దీనిని అందరూ అర్థం చేసుకుని చక్కగా పనిచేయాలన్నారు. ఈ విషయమై ఎప్పటికప్పుడు జెసి, డిఎస్‌ఓ, అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వుండాలన్నారు. మీరు తీసుకున్న రేషన్ సరుకులు నాణ్యత బాగుందా అని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా కార్డుదారులకు ఫోన్ వెళ్లడం జరిగిందని, అందులో 50 శాతం కన్నా నాణ్యత తక్కువగా వున్న వారిని పిలిపించడం జరిగిందని, మళ్లీ ఇదే సమావేశం నెల రోజుల తర్వాత వుంటుందని, అప్పుడు మిమ్మల్ని పిలుస్తామని, వచ్చే నెల కూడా నాణ్యత బాగాలేదని తెలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గుంతకల్లు, అనంతపురం అర్బన్‌లో నెగటివ్ ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, గుంతకల్లులో 11 దుకాణాల పరిధిలో ఎక్కువ ధరలు తీసుకున్నారని వచ్చిందని, సిఎస్‌డిటిలు వారి పరిధిలోని ఎఫ్‌పి షాపుల పట్ల ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్ వున్న ధర కన్నా ఎక్కువ డిమాండ్ చేస్తున్నారా అంటే అమిత్ గ్యాస్ ఏజెన్సీ కింద అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్ ప్రవర్తన బాగుందా అంటే లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్, కార్తికేయ ఇండేన్, సాయి ప్రేమ్ ఇండేన్ ఏజెన్సీల్లో 100 శాతం బాలేదని ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి అధికారులు, ఎఫ్‌పి షాప్ డీలర్లు మంచిగా పని చేయాలని, చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. బియ్యం బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారని, అలా జరగకుండా చూసుకోవాలన్నారు. ఒకటో తేదీ నుండి ఎఫ్‌పి షాప్‌ల నుండి రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సిఎస్‌డిటిలు, ఎఫ్‌పి షాప్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీలు, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# మునగ సాగును మరింత ప్రోత్సహించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

మునగ సాగును మరింత ప్రోత్సహించాలని, పంట సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాల ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కు మార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులు, డిఆర్‌డిఏ, వెలుగు సిబ్బందితో మునగ సాగుపై కన్వర్జెన్స్ సమావే శాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అద్భుతమైన పోషక విలువలు కలిగిన, లాభదాయకమైన, ఆర్థికమైన అంశంగా మునగను పరిగణించవచ్చని, జిల్లాలో మునగ సాగును ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో బ్రహ్మసముద్రం, రాయదుర్గం మండలాల్లో మునగ పంట సాగు ఒక్కో మండలంలో 100 ఎకరాల చొప్పున చేపట్టేందుకు లక్ష్యంగా నిర్ణయించగా, ఆయా మండలాల్లో 100 ఎకరాలు వుంటే ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయవచ్చని, అందుకు అనుగుణంగా మునగ సాగును చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ఎకరాకు 6 నుంచి 8 వేల చెట్లతో పంట పండించవచ్చని, ప్రణాళిక ప్రకారం క్షేత్రస్థాయిలో పంట సాగును అమలు చేయాలన్నారు. పంటగానే కాకుండా మునగ ఔషధ తయారీలో, పౌడర్‌గా, నూనెగా తయారు చేసి ఉపయోగించవచ్చని, రైతులు పెద్దఎత్తున మునగ సాగుకు ముందుకు వచ్చేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ కింద ఏడాదికి 200 ఎకరాలు మునగ సాగుకు లక్ష్యం కేటాయించడం జరగగా, దానిని చేరుకోవాలన్నారు. మునగ సాగుపై క్షేత్రస్థాయిలో ప్రతి బుధవారం మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మునగ సాగును ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శైలజ, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏడి ఫిరోజ్‌ఖాన్, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, డిపిఎం గంగాధర్, ఏపిడిలు, ఎఫ్‌పిఓలు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి



ఈవిఎం గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

ఈవిఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత వుండాలని జిల్లాకలెక్టర్ డాక్టర్‌వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవిఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవిఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవిఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌ఓ ఏ.మలోల, ఆర్డిఓ, కేశవనాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, తహాశీల్దార్ హరికుమార్, ఎన్నికల విభాగం డిప్యూటి తహాశీల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రోజు ఇంటింటికి చెత్త సేకరణ చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

జిల్లాలో రోజు ఇంటింటికి చెత్త సేకరణ ఖచ్చితంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారంఅనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఇంటింటికి చెత్త సేకరణపై వెనుకబడిన పంచాయతీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి హ్యాబిటేషన్లలోనూ ఇంటింటికి చెత్త సేకరణ 100 శాతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నుండి ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణపై ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరగగా, అందులో కందుకూరులో ఇంటింటికి చెత్త సేకరణ ఎందుకు జరగడం లేదని, ప్రతి చోట చెత్త సేకరణ పూర్తిగా చేయాలని, అందుకు అవసరమైన క్లాప్ మిత్రలను నియమించుకోవాలన్నారు. వారానికి రెండుసార్లు చెత్త సేకరణ చేస్తున్నారా అంటే విడపనకల్లు మండలం గడేకల్లు చేయడం లేదన్నారు. తప్పనిసరిగా చెత్త సేకరణ ప్రతిరోజు చేయాలని ఇందుకు సంబంధించి 15వ ఫైనాన్స్ నుండి డబ్బు వస్తోందని, ఖర్చు పెట్టాలన్నారు. వచ్చేనెల ప్రభుత్వం నుండి మళ్లీ సర్వే చేయడం జరుగుతుందని, సర్వేలో వెనుకబడిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌పిఓ విజయ్‌కుమార్, డిపిఆర్‌సి అధికారి మాధవి, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో ఘనంగా మహానాడు

## - నేతల భరోసాతో కార్యకర్తల్లో నూతనోత్తేజం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

**పుట్టపర్తి, మే 24, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రమైన పుట్టపర్తిలో జిల్లా మహానాడు శనివారం ముఖ్యనేతలు, వేలాది మంది కార్యకర్తలతో ఘనంగా నిర్వహించబడింది. జిల్లాలోని ముఖ్య టిడిపి నేతలు, ఈ మహానాడుకు హాజరై పలు అంశాలపై కార్యకర్తలకు భరోసా కల్పించడంతో కార్యకర్తల్లో నూతనోత్తేజం వెల్లివిరిసింది. పలువురు ముఖ్యనేతలు కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ఉత్తేజభరితమైన ప్రసంగాలతో ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నెలకొల్పినట్లు అయ్యింది. కష్టపడ్డ కార్యకర్తలకు ఫలితాలు ఉంటాయని, ప్రొద్దుతిరుగుడు పువ్వులాంటి వారిపై ఓ కన్నేసి ఉంటామని నేతలు అందరూ ముక్తకంఠంతో చెప్పడంతో ఈలలు, కేకలతో ఆ ప్రాంగణం దద్దరిల్లింది. కార్యకర్తల శ్రేయస్సు కోసం యువతనే నారాలోకేష్ వినూత్నంగా ఆలోచిస్తూ భవిష్యత్తులో పార్టీలో కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని భరోసా ఇవ్వడంతో కార్యకర్తల్లో విశ్వాసం నింపారు. కార్యకర్తల సంక్షేమ, జిల్లా అభివృద్ధి, పారిశ్రామిక హబ్‌గా మారుస్తామనడంతో పాటు పలు సంక్షేమ పథకాలపై నేతలు కార్యకర్తలకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన కార్యకర్తలతో కప్పలబండ పారిశ్రామిక వాడ ప్రాంతం మొత్తం పసుపుమయంగా మారింది.



అభివాదం చేస్తూ మహానాడుకు విచ్చేస్తున్న మంత్రి సవిత













మహానాడులో మాట్లాడుతున్న ముఖ్యనేతలు జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఎంపి పార్థసారధి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్, ఎం.ఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,